www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 2 VOLUME : 2 | సంచిక: 15 ISSUE : 15 | గురువారం, 4 జూన్, 2026 THURSDAY, JUNE 4, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం

- ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు
- సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ



2

## వచ్చే ఏడాది కచ్చితంగా పాదయాత్ర

- కడుపులో కత్తులు పెట్టుకుని నవ్వుతూ మాట్లాడలేను
- తెలంగాణ అప్పులపై చర్చకు సిద్ధమే
- మీట్ ద ప్రెస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్3:

వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విడియా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానమిచ్చారు. పాదయాత్ర మొదలయ్యేలోపు ఫిట్ అవ్వాలని చూస్తున్నానని చమత్కరించారు. వచ్చే ఏడాది పాదయాత్ర ఎప్పుడు అనేది పార్టీ నిర్ణయిస్తుందని కేటీఆర్ తెలిపారు. 2027లో కచ్చితంగా పాదయాత్ర ఉంటుందని పునరుద్ఘాటించారు. ఎక్కడి నుంచి ఎక్కడికి, ఏ టైమ్‌లో పాదయాత్ర చేయాలనే దానిపై పార్టీలో పెద్దలతో మాట్లాడి మిగతా 2లో..

### తెలంగాణపై ఎందుకీ అక్కసు?

- రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా.. బిర్యానీ పెడతా
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా
- పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

2 లో..





## గ్లోబల్ మెడికల్ టూరిజం కేంద్రంగా హైదరాబాద్

- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2026'లో పాల్గొనండి
- దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో సీఎం రేవంత్ భేటీ
- తెలంగాణ, తూరంగియా మధ్య కీలక ఒప్పందం
- టెక్నాలజీ తదితర రంగాల్లో పరస్పర సహకారం
- యువతలో నైపుణ్యాలను తీర్చి దిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్3:

భారత్‌లో పర్యటిస్తున్న దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై ఇరు పక్షాలు చర్చించాయి. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రత్యేకతలను దక్షిణాఫ్రికా ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని సీఎం తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందాన్ని కోరారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ రంగంలో దక్షిణాఫ్రికా కలిసి పనిచేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026'లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు అక్కడి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలను సీఎం ఆహ్వానించారు. సీఎం ఆహ్వానంపై మషాటిలే స్పందిస్తూ.. పెద్ద సంఖ్యలో తమ ప్రతినిధులు పాల్గొంటారని, ఈ సదస్సు ద్వారా ఇరు దేశాల మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం జర్మనీలోని తురింగియా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో వేగంగా విస్తరిస్తున్న శాస్త్ర సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, జీవ వైజ్ఞానిక రంగాల్లో పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వంతో తురింగియా ఒప్పందం కుదుర్చుకుంది.

### తెలంగాణ, తూరంగియా మధ్య కీలక ఒప్పందం

తెలంగాణ, జర్మనీలోని తూరంగియా రాష్ట్రాల మధ్య కీలక మిగతా 2లో..

## డికె శివకుమార్ అను నేను

### కర్నాటక ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం-ఉపముఖ్యమంత్రిగా జి.పరమేశ్వర్

### మొత్తం 13మంది మంత్రుల ప్రమాణం

- సిద్దరామయ్య, ఖర్గేల తనయులకు కేబినేట్‌లో చోటు
- హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి



బెంగళూరు, జూన్ 3:

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమా ర్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివ కుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయిం చారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకా రం చేశారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు మిగతా 2లో..






### నేడు కేరళకు నైరుతి

- కేరళతోపాటు తమిళనాడు తదితర ప్రాంతాలకు విస్తరణ
- పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం
- తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష హెచ్చరిక

2 లో..

## తెలంగాణలో భూముల విలువల్లో సవరణ

- జూన్ 5నుంచి అమల్లోకి రానున్న ఆదేశాలు
- మార్కెట్ రేట్ల మేరకు సవరణలు చేశామన్న పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్3:



తెలంగాణ ప్రభుత్వం భూములు, ప్లాట్లు, ప్లాట్ల మార్కెట్ విలువల సవరణకు ఆమోదం తెలిపింది. కొత్త మార్కెట్ విలువలు ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ల ధోరణి, డిమాండ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలోని 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల మార్కెట్ విలువలు పెరిగాయి. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ , అభివృద్ధి కారిడార్లు వంటి ప్రాజెక్టుల ప్రభావాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మార్కెట్ విలువలను సవరించింది. ప్లాట్ల మార్కెట్ విలువల్లో ఉన్న అసమానతలను మిగతా 2లో..



### రూ.100 కోట్ల పైనే..

- ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, ఏఎస్పీ భుజంగరావు అక్రమార్జన
- హైదరాబాద్‌లోని ఆయన ఇళ్లతో పాటు బంధువుల ఇండ్లలో ఏసీబీ సోదాలు
- కిలో బంగారు నగలు, సూర్యాపేటలో 27.29 ఎకరాల వ్యవసాయ భూమి, ఐదు ఇంటి స్థలాలు
- రెండు ఇళ్లు, హైదరాబాద్‌లో కమర్షియల్ భవనం ఉన్నట్లు గుర్తింపు
- మొత్తం 5చోట్ల సోదాలు, పలు కీలక పత్రాలు స్వాధీనం

2 లో..


## ఆరోగ్యం ఉంటేనే సంపద

- సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులు
- యోగా, ధ్యానం చేస్తే అనారోగ్యం దరిచేరదు
- 21న కృష్ణా తీరంలో యోగా ప్రదర్శనలు
- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి
- రాష్టాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటే
- ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా రాజకీయం చేయొచ్చు
- పవన్ కళ్యాణ్‌పై విమర్శల నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్య



గుంటూరు, (వార్త వేదిక సూర్య)-జూన్3:

ఎంత సంపద ఉన్నా.. ఆరోగ్యం అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులని పేర్కొన్నారు. బుధవారం గుంటూరు జిల్లాలోని తక్కెళ్లపాడులో సీఎం చంద్రబాబు పర్యటించారు. లలిత ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సీఎం ప్రసంగించారు. వేల కోట్లు, పదవులు ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం లేదని చెప్పుకొచ్చారు. లలిత ఆస్పత్రి.. ల్యాండ్ మార్క్ ఇన్‌స్టిట్యూట్‌గా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ హాస్పిటల్లోని స్కానర్ సౌత్ ఇండియాలోనే లేదని చెప్పుకొచ్చారు. లలిత ఆస్పత్రి 600 పడకల సామర్థ్యంతో 900 మంది సిబ్బందితో ప్రారంభమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. 32 విభాగాలకు వైద్యసేవలు అందించే ఏకైక కేంద్రం ఇదని వివరించారు. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత ఉంటేనే.. ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లతోనే ఆరోగ్యం కాపాడుకోవచ్చని చెప్పారు. యోగా, ధ్యానం చేస్తే అనారోగ్యం దరిచేరదని పేర్కొన్నారు. మనిషికి ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వారే నిజమైన ధనవంతులని చెప్పుకొచ్చారు. ఆరోగ్యవంతులైన పౌరులు ఆరోగ్యకరమైన దేశాన్ని తయారు చేస్తారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు. సబ్జెక్టు అర్థం చేసుకుని వైద్య ఆరోగ్య శాఖను చక్కగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సంజీవని పేరుతో డిజిటల్ హెల్త్ మిగతా 2లో..



## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

- 21 మంది దుర్మరణం
- మృతుల్లో 11మంది విదేశీయులు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- 'ఫ్లోరిష్ స్టే' హోటల్‌లో చెలరేగిన మంటలు
- క్షణాల్లోనే ఐదంతస్తుల భవనానికి విస్తరణ
- గుర్తుపట్టలేనంతగా కాలిపోయి మృతదేహాలు
- ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్ దిగ్భ్రాంతి

2 లో..

సంపుటి: 2 సంచిక: 15 వార్త వేదిక సూర్య గురువారం, 4 జూన్, 2026

# తెలంగాణలో భూముల విలువల్లో సవరణ

(మొదటి పేజీ తరువాయి)

తొలగించేందుకు హేతుబద్ధీకరణ చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో అన్ని అంతస్తుల ప్లాట్లకు ఒకే మార్కెట్ విలువను అమలు చేయాలని నిర్ణయించింది. అలాగే హెచఎండిఎ, క్యూర్ ఇతర ప్రాంతాలకు కనీస ప్రాథమిక మార్కెట్ రేట్లను నిర్ణయించింది. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ప్లాట్లకు కొత్త కనీస మార్కెట్ విలువలను ఖరారు చేయడంతో పాటు నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ రేట్లను కూడా సవరించింది. ఆర్‌సీసీ, నాన్‘ఆర్‌సీసీ నిర్మాణాలకు సంబంధించిన విలువల్లో మార్పులు చేసింది. భూ లావాదేవీల్లో పారదర్శకతను పెంచడం, మార్కెట్ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను నిర్ణయించడం ఈ సవరణల ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు జూన్ 5 నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం. గ్రావిణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆరఆర్, ఆరఆరఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఎ‘లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది.

## నేడు కేరళకు నైరుతి

విశాఖపట్నం, (వార్త వేదిక సూర్య)-జూన్ 3:

నైరుతి రుతుపవనాలు రాబోయే 24 గంటల్లో కేరళంలోకి ప్రవేశించ నున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తద్వారా క్రమంగా దేశంలోని మిగతా ప్రాంతాల్లోకి రుతుపవనాలు విస్తరించనున్నాయి. గురువారం నైరుతి రుతుపవనాలు.. నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని ప్రాంతాలు, లక్షద్వీప్ దీవులు, కేరళ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్ విదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, రాయలసీమ విదుగా ఉత్తర తమిళనాడు వరకు ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు.

## పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 3:

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ' అలర్ట్ ప్రకటించారు. తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు 'ఆరెంజ' అలర్ట్ ప్రకటించారు.

## రూ.100 కోట్ల పైనే..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 3:

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావును ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఏసీబీ సోదాల్లో ఆయనకు సూర్యాపేటలో 27 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించా రు. ఐదు ఇంటి స్థలాలు, రెండు ఇళ్లు, హైదరాబాద్‌లో కమర్షియల్ భవనం, కిలో బంగారు నగలు, బ్యాంకు ఖాతాలో రూ.3. 83 లక్షలున్నట్లు తేలింది. సోదాల్లో రూ. 5.92 కోట్ల విలువైన సొత్తును గుర్తించారు. 29 మద్యం సీసాలు కూడా లభించడంతో ఏసీబీ అధికారులు ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం

న్యూఢిల్లీ, జూన్ 3: ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ఎ‘లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం అవసరమైనా.. వాటిపై డబ్బులు పందేలు కాస్తే అది 'జూదం' కిందకే వస్తుందని పేర్కొంది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది.

# గ్లోబల్ మెడికల్ టూరిజం కేంద్రంగా హైదరాబాద్





(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, థురింగియా రాష్ట్ర ప్రభుత్వం మ ధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర సీఎం మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృం దం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో బు ధవారం ప్రత్యేకంగా సమావేశం కాగా, ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల దుద్ది ళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని.. ము ఖ్యంగా ఏఐ ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని అన్నారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యంగ్ ఇండియా స్కిల్స్ యనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాల ల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం కావాలని కోరారు. సీఎం రేవంత్వా ఖ్యలకు స్పందించిన.. తురింగియా సీఎం మారి యో వోయిట్.. తెలంగాణ అవసరాలకు అనుగు ణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూ పొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలో పరిశ్ర మలకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో గుర్తించి, వాటికి అనుగుణంగా తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజ యవంతంగా సాగుతున్నాయని తెలిపారు. అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లలో యువతకు అత్యాధునిక నైపుణ్యాలు అందిస్తున్నామని, తురింగియా ప్రతినిధులు ఈ కార్యక్రమాలను ప్రత్యేకంగా వెళ్లి పరిశీలించవచ్చని సూచించారు. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో తెలంగాణకు కొత్త అవకాశాలు అందజేయనున్న ఈ ఒప్పందం రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందించే దిశగా కీలక అడుగుగా మారనుందని.. సీఎం రేవంత్ నాయకత్వంలో తెలంగాణ ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తుండగా, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల రాష్ట్రాలు తెలంగాణతో భాగస్వామ్యం కోసం ముందుకు రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోందని అన్నారు. తురింగియా సీఎం మాట్లాడుతూ సెవికం డక్టర్ రంగానికి చెందిన జర్మన్ కంపెనీల ప్రత్యేక బృందాన్ని తెలంగాణకు పంపేం దుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి అవకాశాలను పరిశీలించి పెట్టుబడులపై చర్చలు జరుపుతామన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వాగతిస్తూ ఇప్పటికే హైదరాబాద్‌లో అనేక అంతర్జాతీయ సెవికండక్టర్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే తయారీ రంగంలో కూడా తెలంగాణ ముందంజలో నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల పనులను జర్మని ప్రతినిధులు ప్రశంసించారు. ఈ సమావేశంలో తురింగియా సీఎం మారియో వోయిట్ తెలంగాణను భారతదేశంలో అభివృద్ధి, ఆవిష్కరణలకు కేంద్రబిందువుగా అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి ప్రత్యేకమైనదిగా వ్యాఖ్యానించారు. భారత‘జర్మనీ సంబంధాల్లో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని... ఇంతటి వృద్ధి సాధించిన రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం తమకు గౌరవంగా ఉందని వివరించారు. రెండు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరేలా కలిసి పనిచేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# వచ్చే ఏడాది కచ్చితంగా పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కడుపులో కత్తులు పెట్టుకుని.. పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అందుకే తనకు అహంకారమని అంటారేమో అని తెలిపారు. వికు అహంకారమని అంతా అనుకుంటారని ఇంటర్వ్యూల్లో చెప్పారు కదా.. దాని గురించి ఎప్పుడైనా ఆలోచిస్తారా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు కేటీఆర్ ఈ మేరకు స్పందించారు. నాకు అహంకారమని అంతా ఎందుకు అనుకుంటారని కచ్చితంగా ఆలోచిస్తుంటానని కేటీఆర్ తెలిపారు. అయితే కొంతమందికి కొన్ని కొన్ని మ్యాన్యుఫ్యాక్షరింగ్ డిఫెక్ట్ ఉంటాయని అన్నారు. అలాగే తనకు బాడీ లాంగ్వేజ్ సమస్య ఉందని తెలిపారు. అందుకే నవ్వుతూ మాట్లాడమని మిత్రులు చెబుతుంటారని.. కానీ అలా లేని నవ్వు తెచ్చుకుని నాకు మాట్లాడటం రాదని చెప్పారు. తెలంగాణ వాడిని కదా.. కడుపులో కత్తులు, పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకొచ్చింది బీఆరఎస్ ప్రభుత్వం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధిలో నంబర్‌వన్‌గా ఎదిగిందని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని స్పష్టం చేశారు. అమలు కాని హామిలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామిలిచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. రెండేళ్లుగా ప్రభుత్వ ఆదాయం పతనమవుతోందని తెలిపారు. కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూనే ప్రభుత్వ ప్రకటనల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పు రూ.2.8 లక్షలు మాత్రమేనని తెలిపారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. అప్పులు చేడయంలో రేవంత్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని విమర్శించారు. అప్పు చేసి తీసుకొచ్చిన ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. బీఆరఎస్ చేసిన అప్పులు తీరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతున్నది కాకిలెక్కలు అని కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో రూ.29వేల కోట్ల అప్పు మాత్రమే తీర్చారని తెలిపారు. నెలకు రూ.6వేల కోట్ల అప్పు తీరుస్తున్నమనేది అబద్ధమని స్పష్టం చేశారు. రూ.2వేల కోట్లే చెల్లిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వల్ల తెలంగాణకు ముప్పు పొంచి ఉన్నదని హెచ్చరించారు. రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు.

## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 3:

తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ విడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. 2018లో చంద్రబాబు కూడా పోటీ చేశారని తెలిపారు. 'పవన్.. తెలంగాణలో పోటీ చేయండి.. ఎవరు వద్దంటున్నారు. ఇక్కడకు వచ్చి అనాయాసంగా మాట్లాడటం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కదం తొక్కిన నేల ఇది. ఆవిర్భావ దినోత్సవం రోజు విభజన తీరు సరిగా లేదని అంటున్నారు. తెలంగాణపై ఉల్టాపల్టా మాటలెందుకు? తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం రోజు పవన్ సభ పెడతానంటే ఎలా. పవన్ విటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు. 'పవన్ కళ్యాణ్.. విరు ఇక్కడకి రండి.. వి కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో.. తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక పాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవుపలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు.1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు.1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామిలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

# కర్ణాటక సిఎంగా డికె ప్రమాణం



(మొదటి పేజీ తరువాయి)

సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు. జి.పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేజీ జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామ్యయ, లక్ష్మి హెబ్బాల్కర్ ఉన్నా రు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సు ఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేత లు, కన్నడ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, జూన్ 3: దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది. హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.

## ఆరోగ్యం ఉంటేనే సంపద

(మొదటి పేజీ తరువాయి)

రికార్డు ప్రాజెక్టు తెస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ వైద్య పరిజ్ఞానం తెచ్చి ప్రజలకు ఇస్తామని అన్నారు. వ్యాధులు రాకుండా ఏం చేయాలో, వ్యాధి నిర్ధారణ నివారణకు సంబంధించి అత్యుత్తమ విధానాలు అమలు చేస్తామని తెలిపారు. యనివర్సల్ హెల్త్ పాలసీ తెచ్చి రెండున్నర లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తామని.. కానీ అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. తినే తిండి, మంచి అలవాట్లు, మన పరిసరాలు, మనం ఆలోచించే విధానం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని వివరించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మనం తినే ఆహారం మన ఆరోగ్యాన్ని కాపాడేలా ఉండాలని అన్నారు. గతంలో పంటలను రసాయన ఎరువులు, పురుగు మందులు వేయకుండా పండించామని ప్రస్తావించారు. జగన్ హయాంలో నాసిరకం మద్యం కారణంగా చాలామందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయని అన్నారు. వైసీపీ హయాంలో దుర్మార్గమైన నిర్ణయంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. క్వాంటం, ఏఐ, డేటా సెంటర్, డిఫెన్స్ రీసెర్చ్ వంటి విభిన్న సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇంట్లోనే ఉంటూ ఫోన్లు వాడితే ఎలా...? కుటుంబ సభ్యులు నేరుగా మాట్లాడుకోవాలని సూచించారు. పది నిమిషాలు వ్యాయామం చేయటానికి ఓపిక లేకపోతే ఎలా..? అందుకే అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన మరోసారి యోగా ద్వారా రికార్డులు సృష్టిద్దామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కృష్ణా నది బైపాస్ రహదారిపై యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కూడా సంప్రదాయ వైద్య విధానాలు ప్రమోట్ చేస్తున్నారని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి గిన్నిస్ రికార్డులు వచ్చాయని ప్రస్తావించారు. మెడిటేషన్ యోగా కేంద్రాలు ఆస్పత్రిలో ఏర్పాటు చేయాలని సూచించారు. రైతన్నలు ప్రకృతి వ్యవసాయం చేయాలని సీఎం ఆకాంక్షించారు. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

## రాష్ట్రాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటే

అమరావతి, (వార్త వేదిక సూర్య)-జూన్ 3:

రాష్ట్రాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటేనని, అనవసర వివాదాలతో ప్రాంతీయ విద్వేషాలు సృష్టించడం సరికాదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని తెలంగాణలో కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడైనా రాజకీయం చేసే హక్కు ఉంటుందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో నేను తమిళనాడు వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కూడా ఇతర రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లారు. బీఆరఎస్ పార్టీ తాము జాతీయ పార్టీ అని ప్రకటించుకుంది కదా.. ఇప్పుడెందుకు అనవసరంగా మాట్లాడుతున్నారు. అమెరికాలో కూడా తెలుగువారు సెనేటర్లు అవుతున్నారు. ప్రజాసేవ చేసినవారినే ప్రజలు ఆదరిస్తారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు తెలంగాణలో మాట్లాడుతున్న మాటలు ఎంతమాత్రం కరెక్ట్ కాదు అనిఅన్నారు.

సంపుటి: 2 సంచిక: 15 వార్త వేదిక సూర్య హైదరాబాద్ గురువారం, జూన్ 04, 2026



# ప్రజా హృదయాల్లో ట్రిబుల్ షూటర్‌గా నిలిచిన హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్

చౌటుప్పల్ జూన్ 3 వార్తా వేదిక సూర్య

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందిన తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు కర్నాటి విద్యాసాగర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరీష్ రావు తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వం ఆయనదని అన్నారు. సాగునీరు, రైతు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన కృషి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు గారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రానున్నది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గవర్నమెంట్ వస్తుందని ఆయన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా హరీష్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# న్యాయవాదుల చట్టాలను గెజిట్ చేయడం పట్ల హర్షం

చౌటుప్పల్ జూన్ 3 వార్తా వేదిక సూర్య



తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ న్యాయశాఖ శాసనసభ శాసనమండలి ఆమోదించినటువంటి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాల బిల్లును గెజిట్ చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి అమలులోకి రావడం పట్ల హర్షణ వ్యక్తం చేస్తున్నామని హైకోర్టు న్యాయవాది లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చౌటుప్పల్ కోర్ట్ బార అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, నర్రి స్వామి కురుమ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన న్యాయవాదుల రక్షణ చట్టాల పూర్తి విశ్లేషణకు సంబంధించినటువంటి వ్యాసాన్ని ప్రతి ఒక్కరు చదవాలని సమాజంలో న్యాయవాదుల యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి న్యాయాన్ని రక్షించండి న్యాయవాదులను కాపాడుకోండి అని ఆయన తెలిపారు. తెలంగాణఅడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టం, 2026 -- పూర్తి చట్టపరమైన విశ్లేషణ, రక్షణలు, శిక్షలు, జరిమానాలు మరియు న్యాయపరమైన ప్రభావం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. న్యాయవాది స్వేచ్ఛగా వాదించగలిగితేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది; న్యాయవాదిని రక్షించే చట్టం చివరికి సామాన్య పౌరుడి హక్కులను కూడా రక్షిస్తుందని ఆయన తెలిపారు.

## ఆసరా డెకేర్ కేంద్ర ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 03(వార్త వేదిక సూర్య)




వెస్ట్ మరేడ్పల్లి నెహ్రూ నగర్ మల్టీపర్పస్ హాల్ లో బుధవారం సీనియర్ సిటిజన్ల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సికె నర్సింగ్ రావు అధ్యక్షతన ఆసరా డెకేర్ కేంద్ర ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్ సంక్షేమానికి నా వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా మీకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షరాలు డిమ్ని, కోశాధికారి టీవీకే చారి, రాఘవరావు, మహాత్మా రావు, కామాక్షి, మహాబీర్ సింగ్ ,గురుమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా.. జక్కల పరమేష్

నల్లగొండ జూన్ 3 వార్తా వేదిక సూర్య

: ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులహాసంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టీయూడబ్ల్యూజే, ఐజేయుహాజిల్లా నూతన అధ్యక్షుడు జక్కల పరమేష్ అన్నారు. బుధవారంహానకిరేకల్ పట్టణంలోని వినాయక బ్యాంక్వెట్ హాలులో జరిగినహాటీయూడబ్ల్యూజే, ఐజేయుహాజిల్లా మహాసభలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షులు విరహతహళ్లి ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పర్యవేక్షించగా, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం నూతన సారథులను ఎన్నికల అధికారి పి. ప్రభాకర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా జక్కల పరమేష్, ప్రధాన కార్యదర్శిగాహదోటి శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఐజేయుహాసంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్ర స్థాయిలో విలేకరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిరంతరం పోరాడతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా,





కాలాతీతమవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని అదేవిధంగాహా యూనియన్ అండదండలతో ప్రతి జర్నలిస్టుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, సంఘం నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ జూన్ 3 వార్తా వేదిక సూర్య

భారత రాష్ట్ర సమితి చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు చౌటుప్పల్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ ఆఫీసులో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఆయన జీవితంలో ఇంకా ప్రజాసేవలో ఉన్నత పదవులు చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు కోరారు.

ఈ కార్యక్రమంలో దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు తాడూరు పరమేష్ సతీష్ తూర్పునూర్ మల్లేష్ గౌడ్ కానుగు శివ బండ్ల శ్రీకాంత్ అమీర్ మున్నా సంగిశెట్టి శివ అతు ఈశ్వర్ విజయ్ గంగాదేవి రమేష్ గంగాదేవి శివ చీమకండ్ల కృష్ణయ్య నరేంద్ర సాగర్ రమణ గోవి రఘు పిల్లలమర్రి సాయి గుండెబోయిన వెంకటేశం కోయిలగూడెం వెంకటేశం ముసిర్ ఒమేర్ కళ్లెట్ల నాగరాజు రెడ్డగోని మల్లేశం ఊదని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం..!



రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ గుడిమల్కాపూర్ సీనియర్ నాయకుడు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్వాన్ నియో జకవర్గంలోని బీసీ కులాలు, ఉద్యోగ సంఘాల తరపున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు ఘన సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొల్లూరు అనిల్ కుమార్, పంబి శ్రీనివాస్, జింక కృష్ణ, ఎం. పురుషోత్తం సింగ్, రాంగ్రేజ్ నర్సింగ్, జూలూరు మోహన్ రావు, యశ్వంత్ చారి, ఆమంచి రాకేష్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమించిన నాయకులు, కార్యకర్తల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక వేలాది మంది ఉద్యమకారుల కృషి, పోరాట స్ఫూర్తి ఉందని పేర్కొన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులను సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడు సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యమకారుల సేవలకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మిఠాయిలు పంచుకొని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియ జేసుకున్నారు. తమ ఉద్యమ సేవలను గుర్తించి సన్మానం చేసిన అంబటి శ్రీనివాస్‌కు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హుల ఓట్ల తొలగింపు కుట్రలను అడ్డుకోవాలి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సికింద్రాబాద్, జూన్ 03(వార్త వేదిక సూర్య)

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) పేరిట అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు ఆరోపణలు ఉన్నాయని, అందుకే బిఆర్ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించి తమ ఓటు బ్యాంకు ను పదిలపరచుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం బుధవారం సీతాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. బిఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర గౌడ్ అధ్యక్షతన ఈ సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం తెలంగాణ వాదానికి కంచుకోటగా మారిందని, ఓటర్లను చేతన్యవంతులను చేశామని తెలిపారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రజాస్వామ్య పద్దతులను పాటిస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని విచ్చిననం చేసే కుట్రలను అడ్డుకోవాలని కోరారు. యువ నేత రామేశ్వర గౌడ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఐక్యమత్యంగా వ్యవహరించి ఓటర్ల జాబితా సవరణ, సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ముషీరాబాద్ శాసనసభ్యులు మూటా



గోపాల్, కంటోన్మెంట్ ఇంచార్జ్ క్రిశాశీక్, మాజీ ఎమ్మెల్సీ సలీం, బిఆర్ఎస్ యువ నేతలు తీగుళ్ళ కిశోర్ కుమార్, త్రినేత్ర గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ తలసాని సాయి కిరణ్ యాదవ్, నేత జైసింహా, మాజీ కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ, రాసూరి సునీత, లింగాల ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, సమన్వయకర్త రాజా సుందర్, ఎన్నికల ఇంచార్జ్ డీ. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారుల సాంస్కృతిక బృందాలు తెలంగాణ పాటలతో అలరించాయి.



# మైలర్ దేవ్ పల్లిలో ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు

## - యూనియన్ బ్యాంక్ సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :



అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను అగ్నిమాపక శాఖ కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా చంద్రాయణగుట్ట ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి యూనియన్ బ్యాంక్‌లో ప్రత్యేక ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫైర్ ఆఫీసర్ బిక్షపతి నాయకత్వం వహించి, అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలి అనే అంశాలపై బ్యాంకు సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జి. ఇషాక్, షబ్బీర్, ఫైర్ ఫైటర్లు క్రాంతి, అశోక్, శంకర్ పాల్గొని అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు. అగ్నిప్రమాదాల నివారణలో అవగాహనే ప్రధాన ఆయుధమని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు

# మైలార్‌దేవ్‌పల్లి అభివృద్ధికి వేగం..

## పార్కుల సుందరీకరణపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక దృష్టి

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :





రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ కాలనీలో కొనసాగుతున్న పార్కు సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్కులో చేపడుతున్న వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం పెంపు, చిన్నారుల ఆట స్థలాలు, సౌందర్యవంతమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆరోగ్యకరమైన వాతావరణంలో గడిపేందుకు పార్కులు కీలకమని పేర్కొన్న ఆయన, పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కాలనీల్లో పచ్చదనాన్ని పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు పార్కు అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేయగా, వారి అభిప్రాయాలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఎల్ పి సమ్మయ్య, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, సరికొండ వెంకటేష్ గట్టయ్య,బస శ్రీనివాస్ నేత, ఎల్లప్ప స్థానికులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 15 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ గురువారం, జూన్ 04, 2026

# రూపురేఖలు మారనున్న 'నర్సబాయ్ కుంట'





## సుందరీకరణకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రీన్ సిగ్నల్!

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్‌లోని 'నర్సబాయ్ కుంట'కు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. కాలనీల మధ్య ఎంతో కీలకమైన ఈ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ఈ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సబాయ్ కుంట చుట్టు ప్రక్కల మార్కండేయ నగర్, బాబుల్ రెడ్డి నగర్, వడ్డెర బస్తీ నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, కుంట సంరక్షణ ఆవశ్యకతను స్థానికులు ఎమ్మెల్యే మరియు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంట చుట్టూ రక్షణ గోడ, పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. నియోజకవర్గంలోని చెరువులు, కుంటల పునరుద్ధరణకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో త్వరలోనే నిధులు మంజూరు చేయించి, నరసభాయ్ కుంటను ఒక సుందరమైన ప్రాంతంగా మారుస్తామని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనతో బాబుల్‌రెడ్డి నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎల్ పి మల్లయ్య,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, మాజీ కార్పొరేటర్ ప్రేమదాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ్య మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త, ప్రేమ్ గౌడ్, సిరికొండ వెంకటేష్, జగన్, ఓం ప్రకాష్, కిషోర్, కేఎస్ రెడ్డి, సోమ సందీప్, వి. మల్లేష్, హనుమంతు, రాయుడు, శ్రీనివాస్ నేత, కోట పవన్ నేత బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీని సందర్శించిన డీజీపీ సి.వి. ఆనంద్







రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అధిపతి (డీజీపీ)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సి.వి. ఆనంద్ తెలంగాణ పోలీస్ అకాడమీని సందర్శించారు. అకాడమీకి చేరుకున్న డీజీపీకి అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఆయన, అకాడమీలోని ఆసుపత్రి, పరిపాలనా విభాగం, సభా మందిరం, తరగతి గదులు, భోజనశాలలు, క్రీడా భవనం, తుపాకీ శిక్షణ కేంద్రం, పరేడ్ మైదానాలు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, కొత్తగా నియమితులయ్యే సిబ్బందికి అందిస్తున్న శిక్షణ, విధుల్లో ఉన్న సిబ్బందికి నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, మౌలిక వసతులు, సదస్సులు, శిక్షణ శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు మరియు అకాడమీ ఎదుర్కొంటున్న సవాళ్లపై వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ అకాడమీ దేశంలోని ఉత్తమ పోలీసు శిక్షణా సంస్థల్లో ఒకటిగా నిలిచిందని ప్రశంసించారు. నాణ్యమైన శిక్షణ అందించేందుకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని పోలీసు శిక్షణ కళాశాలలు, జిల్లా శిక్షణ కేంద్రాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణా కార్యక్రమాలకు అవసరమైన మౌలిక వసతులు, అనుమతులు మరియు ఇతర అవసరాలకు ప్రధాన కార్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల దర్యాప్తు, రోడ్డు భద్రత, మోటారు వాహనాల చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహిళా పోలీసు సిబ్బంది సంక్షేమం, సమాన అవకాశాలు మరియు సంస్థాగత సంస్కరణల కోసం ప్రతి ఏడాది మహిళా పోలీసు సదస్సు నిర్వహించాలని సూచించారు.

# సైఫాబాద్‌లో 'హిట్ అండ్ రన్'

### కారును ఢీకొట్టి పరారైన ఉన్మాద వాహనం

### -రోడ్డు పక్కన కారు ఆపి నీళ్ల కోసం వెళ్లిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

### - వెనుక నుండి బలంగా ఢీకొట్టిన ఎరుపు రంగు స్విఫ్ట్

### - కారులో ఉన్న మహిళలు షాక్.. బాధితుడిని నెట్టేసి డ్రైవర్ పరారీ




రాజేంద్రనగంర్, జూన్, 03 (వార్త వేదిక సూర్య ) :

రాజధాని నగరంలో అర్ధరాత్రి వేళ మరో హిట్ అండ్ రన్ ఉదంతం వెలుగుచూసింది. కారులో ప్రయాణిస్తున్న మహిళకు అస్వస్థత కలగడంతో రోడ్డు పక్కన వాహనాన్ని నిలిపిన తరుణంలో.. వెనుక నుండి అతివేగంగా వచ్చిన మరో కారు బలంగా ఢీకొట్టి, ఆపకుండా పరారైన సంఘటన సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. బాధితుడి కథనం ప్రకారం... మలక్‌పేట్ అష్రఫ్ నగర్‌కు చెందిన ఐటీ ఉద్యోగి సయ్యద్ రాజ్ మహ్మద్ బుధవారం అర్ధరాత్రి తన భార్య, సోదరితో కలిసి శంషాబాద్‌లో ఓ కుటుంబ శుభకార్యానికి హాజరయ్యారు. అనంతరం ముషీరాబాద్‌లోని సోదరిని ఆమె నివాసంలో దించేందుకు తమ స్విఫ్ట్ కారు (టీ ఎస్ 07ఈసీ7977) లో బయలుదేరారు. రాత్రి ఒంటి గంట (12:50) ప్రాంతంలో సైఫాబాద్‌లోని 'చిచాస్ హోటల్' వద్దకు రాగానే రాజ్ మహ్మద్ భార్యకు అకస్మాత్తుగా వాంతులు అయ్యాయి. దీంతో ఆయన అప్రమత్తమై కారును రోడ్డు పక్కకు తీసి, పార్కింగ్ లైట్లు ఆన్ చేశారు. భార్య, సోదరి కారులోనే ఉండగా.. నీళ్ల బాటిల్ తెచ్చేందుకు రాజ్ మహ్మద్ సమీపంలోని పాన్ షాప్‌నకు వెళ్లారు. సరిగ్గా అదే సమయంలో వెనుక నుండి తుఫాను వేగంతో దూసుకొచ్చిన ఒక గుర్తుతెలియని ఎరుపు రంగు స్విఫ్ట్ కారు, రోడ్డు పక్కన ఉన్న కారును వెనుక భాగం నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదానికి బాధితుడి కారు డిక్కీ, బంపర్ పూర్తిగా డ్యామేజ్ అయ్యాయి ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో కారులో ఉన్న మహిళలిద్దరూ తీవ్ర భయాందోళనకు లోనై షాక్‌కు గురయ్యారు. ప్రమాదాన్ని గమనించిన రాజ్ మహ్మద్ పరుగున వచ్చి సదరు ఎరుపు రంగు కారును, డ్రైవర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ గుర్తుతెలియని డ్రైవర్ ఏమాత్రం మానవత్వం లేకుండా రాజ్ మహ్మద్‌ను పక్కకు నెట్టివేసి, కారుతో సహా అక్కడి నుండి వేగంగా పరారయ్యాడు. బాధితుడు సయ్యద్ రాజ్ మహ్మద్ ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన ఎరుపు రంగు కారును, బాధ్యతారహితంగా వ్యవహరించిన డ్రైవర్‌ను పట్టుకునేందుకు ఘటనా స్థలంతో పాటు ఆ మార్గంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



# సిద్ధాంతిలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం షట్టర్ల ప్రారంభోత్సవం

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండల పరిధిలోని సిద్ధాంతి గ్రామంలో నిర్మించిన బాబు జగ్జీవన్ రామ్ సంఘం షట్టర్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ సంఘం నాయకులతో కలిసి షట్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలు, ఆదర్శాలను అనుసరిస్తూ సామాజిక అభివృద్ధి, హక్కుల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. సిద్ధాంతి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో షట్టర్ల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ నిర్మాణాలు సంఘం కార్యకలాపాల విస్తరణకు, ఆర్థిక బలోపేతానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామాభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ అవసరం: ఎస్ఐ లక్ష్మణ్

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :



జల్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ కాలనీ బస్తీలో యువతీ యువకులు, తల్లిదండ్రులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాలపై పహాడీ షరీఫ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.


ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్న పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతకు సరైన మార్గనిర్దేశం చేయడం కుటుంబ సభ్యుల బాధ్యత అని తెలిపారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు లేదా అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ పోలీస్ లతో పాటు బస్తీవాసులు పాల్గొని అవగాహన పొందారు.

# గెలిచిన ప్రాణం.. గెలిపించిన వైద్యం!

### - స్కూటీ ప్రమాదం నుంచి పక్షవాతం వరకు.. చావునోట్లోంచి సింహంలా తిరిగివచ్చిన యువకుడు!

### - వైద్యుల సమయస్ఫూర్తి, కుటుంబ సభ్యుల క్షణాల నిర్ణయం.. ఒక జీవితానికి పునర్జన్మ!

### - సమస్య ఎంత పెద్దదైనా, 'సమయానికి స్పందిస్తే' విజయం మనదేనని నిరూపించిన మెడికవర్ హాస్పిటల్స్!



రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

జీవితం ఎప్పుడు ఎలాంటి పరీక్ష పెడుతుందో ఎవరూ ఊహించలేరు. కానీ, గుండెధైర్యం కోల్పోకుండా, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే మృత్యువును కూడా జయించవచ్చని నిరూపించింది ఒక సంఘటన. ఒక చిన్న స్కూటీ ప్రమాదం.. గంటల వ్యవధిలోనే ఒక యువకుడి ప్రాణాలకే సవాల్‌గా నిలిచింది. కానీ, అక్కడ ఉన్నది మెడికవర్ హాస్పిటల్స్ అత్యుత్తమ వైద్య బృందం! వారి సకాల జోక్యం, అద్భుత చికిత్స ఆ యువకుడిని స్ట్రోక్ (పక్షవాతం) కోరల నుంచి రక్షించి, మళ్లీ తన కాళ్లపై తాను నిలబడేలా చేసింది. సదరు యువకుడు పగటిపూట ప్రయాణిస్తుండగా చిన్న ప్రమాదం జరిగింది. స్కూటీ మిర్రర్ మెడకు బలంగా తగిలింది. నొప్పి స్వల్పంగానే ఉండటంతో అతను సాదాసీదాగానే ఇంటికి వెళ్ళాడు. కానీ, అసలు పరీక్ష అర్ధరాత్రి మొదలైంది. రాత్రి 12 గంటల సమయంలో ఒక్కసారిగా శరీరం కుడి భాగం పడిపోయింది.. మాట ముద్దయింది.. పక్షవాతం లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. అలాంటి క్లిష్ట పరిస్థితిలో కుటుంబ సభ్యులు అధైర్యపడలేదు, కాలయాపన చేయలేదు. క్షణాల మీద స్పందించి, అతడిని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్‌కు తరలించారు. అక్కడ వారు చూపిన అప్రమత్తతే ఆ యువకుడి జీవితాన్ని మార్చేసింది!

హాస్పిటల్‌లో చేరిన వెంటనే అత్యవసర స్ట్రోక్ బృందం రంగంలోకి దిగింది. పరీక్షల్లో మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమని (ఎడమ క్యారోటిడ్ ఆర్టరీ) లో చీలిక ఏర్పడి, రక్తం గడ్డకట్టినట్లు ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్, స్ట్రోక్ స్పెషలిస్ట్ డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్ గుర్తించారు. సమయం చాలా తక్కువగా ఉంది.. ప్రతి క్షణం ఒక ప్రాణంతో సమానం! డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్ నేతృత్వంలోని బృందం ఏమాత్రం వెనకడుగు వేయకుండా, అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఎండోవాస్క్యులర్' ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ధమనిలో అడ్డుపడిన రక్తగడ్డను తొలగించి, రెండు స్టెంట్లు అమర్చి రక్తప్రసరణను తిరిగి పునరుద్ధరించారు. మృత్యువుతో పోరాడి గెలిచిన ఆ యువకుడు, చికిత్స పూర్తయిన మరుసటి రోజే తన కాళ్లపై తాను స్వయంగా నడవగలిగాడు! పోయిన మాట తిరిగి వచ్చింది.. పక్షవాత లక్షణాలు మాయమయ్యాయి. ఇది కేవలం ఒక చికిత్స విజయం మాత్రమే కాదు.. వైద్య శాస్త్ర నైపుణ్యానికి, మనిషి సంకల్ప శక్తికి దక్కిన గొప్ప విజయం! సమస్య ఎంత చిన్నదైనా, ముఖ్యంగా మెడకు తగిలే గాయాల విషయంలో నిర్లక్ష్యం అస్సలు వద్దు. శరీరంలో అకస్మాత్తుగా బలహీనత, మాట తడబడటం, ముఖం వంకరపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే.. భయపడకుండా వెంటనే స్పందించాలి. 'గోల్డెన్ అవర్' (తొలి కొన్ని గంటలు) లో ఆసుపత్రికి చేరితే, ఎలాంటి పక్షవాతాన్నైనా జయించవచ్చు, శాశ్వత వైకల్యం నుంచి బయటపడవచ్చు!" అని డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్ పిలుపునిచ్చారు.

ఈ అసాధారణ పోరాటంలో ఎమర్జెన్సీ మెడిసిన్, రేడియాలజీ, క్రిటికల్ కేర్ విభాగానికి చెందిన డా. పవన్ రెడ్డి మరియు ఇంటర్వెన్షనల్ న్యూరాలజీ బృందాలు చూపిన సమన్వయం, నిబద్ధత నిజంగా అభినందనీయమన్నారు.

సంపుటి : 2 సంచిక: 15 వార్త వేదిక సూర్య || హైదరాబాద్ గురువారం, జూన్ 04, 2026 ||

# బహుజనుల రాజ్యాధికారంతోనే సామాజిక తెలంగాణ సాధ్యం

**- కాంగ్రెస్ ఇచ్చిన 42% బీసీ రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలి**

**- ఓటు మనది.. సీటు మనది.. రాజ్యం మనది: డా. అవ్వారు వేణు కుమార్ పిలుపు**

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన చారిత్రాత్మక కేంద్రంగా నిలిచిందని, అదే గడ్డపై నుంచి బహుజనుల రాజ్యాధికార ఆకాంక్షను మరోసారి బలంగా వినిపిస్తున్నామని 42 శాతం బీసీ రిజర్వేషన్ పోరాట కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారంలో తగిన ప్రాతినిధ్యం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా సంపద, భూములు, విద్యాసంస్థలు, మీడియా, కాంట్రాక్టులు కొద్ది వర్గాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.

సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం భావసారూప్యత కలిగిన కుల సంఘాలు, విద్యార్థి, యువజన, నిరుద్యోగ, కార్మిక సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో బహుజన వర్గాలు ఏకమై ఒకే అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీ, పార్లమెంటుకు పంపితే తమ సమస్యలను చట్టసభల్లో సమర్థవంతంగా ప్రస్తావించవచ్చని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, కాంగ్రెస్



పార్టీ ఎన్నికల హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం రాజ్యాధికారమేనని పేర్కొన్న ఆయన, "ఓటు మనది -- సీటు మనది -- రాజ్యం మనది" అనే నినాదాన్ని ప్రతి బూత్ కేంద్రానికి తీసుకెళ్తామని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు, ఉద్యోగ నియామకాలు, వనరుల పంపిణీపై నిర్ణయాధికారం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని, జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పాలన ఉండాలని అన్నారు. బహుజనులు రాజ్యాధికార అవసరాన్ని గుర్తించి సంఘటితంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## శాసనమండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 3 ( వార్తా వేదిక సూర్య ):-

శంకర నేత్రాలయ వారి సౌజన్యంతో, ఎంవీర్ ఫౌండేషన్ మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల విద్యావతి మరియు మునుకుంట్ల తిరుమల్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో పాటు కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నేనావత్ బాలు నాయక్ అన్నారు ఈ శిబిరంలో భాగంగా కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సైతం 10 రోజుల పాటు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ , ప్రజల ఆరోగ్యం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, సామాజిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిదర్శననం,నిస్వార్థ సేవకు చిరునామా.. బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి హరీశ్ రావు



**-దేవరకొండలో ఘనంగా మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్**

దేవరకొండ జూన్ 3 (వార్త వేదిక సూర్య):-

నిబద్ధతకు నిదర్శనం నిస్వార్థ సేవకు చిరునామా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి శ్రీ హరీశ్ రావు గ అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీశ్ రావు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ ను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకుడైన హరిష్ రావు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్, కౌన్సిలర్లు వీరమోని అంజి గౌడ్, కేతవత్ రుప్లా నాయక్, పొట్ట మురళి, పొట్ట మదు, ముత్యాల రవికుమార్, పులిజాల భవాని జాని, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు రమావత్ తులసిరామ్, ఆడారపు హరిక్రిష్ణ, రామావత్ కిషన్ నాయక్, గాజుల రాజేష్, జనీబాబ, చింతపల్లి మైనార్టీ నాయకులు ఖలీద్,మకాం చంద్రమౌళి,మాడెం రాములు యాదవ్ ,నల్లగాసు సత్యనారాయణ,ఇలియాస్ పటేల్, ఎస్.కె జమీర్ బాబా, తరి గోవర్ధన్, అందుగుల సైదులు,పగిడిమర్రి సతీష్, వడత్య గణేష్,జైపాల్ నాయక్, కొర్ర రాజేష్,నాగార్జున, బత్తుల ఆంజనేయులు, గుండాల శివ,జగదీష్,తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వ డిత్య రమేష్ ను కలిసిన దేవరకొండ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ సర్పంచ్



దేవరకొండ జూన్ 3 (వార్త వేదిక సూర్య):-

బుధవారం రోజున బీ .ఆర్.ఎస్ పార్టీ నూతన సర్పంచ్ లు చిత్రియాల చాట్ల చిరంజీవి, గాగిల్లాపురం సర్పంచ్ నాగార్జున, చింతపల్లి మండలం అనాజిపురం సర్పంచ్ మొగిలయ్యా గార్లు తమ నివాసం దేవరకొండలో బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు




## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ జూన్ 3 (వార్తా వేదిక సూర్య ):-

కొండ మల్లె పల్లి పట్టణానికి చెందిన అందుగుల జానయ్య -,పూలమ్మ గార్ల కుమారుడు అందుగుల రాజేష్ - శ్రావణి గార్ల టరిసెప్షన్ఊ కొండమల్లెపల్లి పట్టణం లోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బీ .ఆర్.ఎస్ పార్టీ నాయకులు పెద్దిశెట్టి సత్యం,దాచేపల్లి నరేందర్,వరికుప్పల పాండు,ఇస్లావత్ జవహర్ లాల్, నడికుడి రామంజనేయ చారి,కర్ణకంటి రజినీకాంత్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూన్ 3 ( వార్తా వేదిక సూర్య):-



పీఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీకాంత్ యాదవ్ - విజయ దంపతుల కుమార్తెలు-కుమారుడు శ్రీ నిత్య, తనుశ్రీ - అక్షయ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం చిలుకమర్రి ప్రేమ గార్డెన్ లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట కేతవత్ బిల్యా నాయక్ ,తదితరులు పాల్గొన్నారు



# శంషాబాద్‌లో విషాదం

## సంతానం లేక మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

రాజేంద్రనగర్, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు అడేల్ల సుక్కపురి స్వప్న (36). ఆమెకు 2021 అక్టోబర్ 24న గొల్లపల్లికి చెందిన ఏ.ఎస్. శ్రీకాంత్ అలియాస్ శివతో వివాహం జరిగింది. శ్రీకాంత్ ఉపాధి నిమిత్తం రెండేళ్ల క్రితం తన అన్నతో కలిసి దుబాయ్‌కు వెళ్లగా, స్వప్న అత్తమామలు, తోటి కోడలితో కలిసి గొల్లపల్లిలో నివాసం ఉంటోంది. దంపతులకు సంతానం లేకపోవడం వల్ల స్వప్న తరచూ మనస్తాపానికి గురవుతూ బాధపడేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఉదయం తన భర్త, సోదరితో వాట్సాప్ వీడియో కాల్‌లో మాట్లాడిన స్వప్న, పిల్లలు లేరనే బాధతో ఏడ్చిందని సమాచారం. అనంతరం ఆమె ఫోన్‌కు కుటుంబ సభ్యులు పలుమార్లు కాల్ చేసినప్పటికీ స్పందించలేదు. దీంతో సాయంత్రం అత్త స్వర్ణలత పై అంతస్తులోని గదికి వెళ్లి తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు పగులగొట్టి చూడగా, గదిలోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని స్వప్న మృతి చెందినట్లు గుర్తించా రు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని ఘటనను ధృవీకరించారు. సంతానం లేకపోవడం వల్ల జీవితంపై విరక్తి చెంది మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి తెలిపారు.

# బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి గోపుర నిర్మాణానికి విరాళం అందజేత

దేవరకొండ జూన్ 3 (వార్త వేదిక సూర్య ):-



గుడి చైరన్ బిచ్చ నాయక్ మరియు బాలాజీ నగర్ సర్పంచ్ మెకావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు పీఏ పల్లి మండలం బాలాజీ నగర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గతంలో స్టేజీ మీద చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుడాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి గతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా స్టేజీ మీద గోపుర నిర్మాణానికి తనవంతు సాయం చేసానని ప్రకటించారు. ఈరోజు ఆ మాట ప్రకారం కుటుంబంతో కలిసి □1,00,116 రూపాయలు విరాళంగా అందజేశారు. గుడి అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని వారు సనివినియంతో ఈ సందర్వంగా గ్రామ ప్రజలు ఆ దాతను అభినందించారు బాలాజీ నగర్ గ్రామ ప్రజలు గుడి చైర్మన్ సర్పంచి అందరూ కలిసి ఆర్థిక సాయం చేసిన డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి రెడ్డి కుటుంబ సభ్యులను వారిని శాలువాతో సన్మానించడం జరిగినది

# ఇప్ప కృష్ణా రెడ్డి మృతి బాధాకరం

**-దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ జూన్ 3 (వార్తా వేదిక సూర్య ):-





నేరడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్ప గోపాల్ రెడ్డి తండ్రి ఇప్ప కృష్ణా రెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం తిమ్మాపురం గ్రామంలో ఆయన మృత దేహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణా రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరేకంటి రాములు,కుంభం వెంకటయ్య గౌడ్,రమావత్ తులిసిరం,బొడ్డుపల్లి కృష్ణ, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమకారులకు ప్రతి ఫలాలు అందే విధంగా చూడాలి

### తెలంగాణ ఉద్యమకారుల వేదిక

నల్లగొండ బ్యూరో, జూన్ 3 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టి.యు.వి) ఆధ్వర్యం లో జరిగిన సమావేశం లో ముఖ్య అతిథిలు గా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు అంతటి రవి, పల్లపు బుద్ధుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిన్న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవించి, పోరాటాయోధులుగా, వారిని గుండెల్లో దాచుకుంటాము అని చెప్పడం ఆర్శించదగ్గ విషయం అన్నారు. అలాగే కమిటీని వీలైనంత తొందరగా విధివిధానాలు రూపొందించి, పది రోజులలో ఉద్యమకారుల అందరికీ ప్రతి ఫలాలు అందే విధంగా 250 గజాల భూమి, 25 వేల పించను,ఒక గుర్తింపు కార్డు ఉచిత బస్సు సౌకర్యము, హెల్త్ కార్డు అలాగే గవర్నమెంట్ కోటాలో ఉద్యమకారులకు వారి పిల్లలకు కాలేజీలు కానీ స్కూళ్లలో ఉచిత విద్య కల్పించి గౌరవంగా సత్కరించి ఆదుకోవాలని కోరుకుంటున్నాము అన్నారు. తొలి దశ ఉద్యమం 1969 లో ఉద్యమకారుల రికార్డులను జిల్లా కలెక్టర్ల నుంచి తెప్పించుకొని వెంటనే డిక్లేర్ చేయాలని. మలిదశ ఉద్యమకారులు 2000 సంవత్సరం నుంచి 2013 వరకు ఎఫ్ ఐ ఆర్ కేసు ల ఆధారంగా గుర్తించాలని కోరారు.

## అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

గట్టుప్పల.జూన్ 3.వార్త వేదిక సూర్య:



అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం అన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాడని అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి వారు మాట్లాడారు.గత ప్రభుత్వం మన ఊరు మనబడి కింద పూర్తి నిధులు ఇచ్చి పాఠశాల నిర్మాణాలను చేపట్టిందని కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాల్సింది పోయి ఆ పథకాన్ని కాంగ్రెస్ రద్దు చేయడం పై ఆరోపించారు. విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని పాఠశాల భవనాలను నిర్మాణాల ఆపి విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నారని తెలిపారు. వెంటనే పాఠశాల పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన కర్నాటి విద్యాసాగర్

గట్టుప్పల.జూన్ 3.వార్త వేదిక సూర్య:



మాజీ మంత్రి,బీఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కర్నాటి విద్యాసాగర్ హరీష్ రావు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారితో కేకు కటింగ్ చేయించి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరీష్ రావు తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వం ఆయనదని అన్నారు. సాగునీరు, రైతు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన కృషి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న హరీష్ రావు గారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు

## చెరువు భూమిని కాపాడాలి

గట్టుప్పల.జూన్3 వార్త వేదిక సూర్య:



కబ్జాకు గురైన చెరువు భూమిని కాపాడాలని కట్ట స్వామి అన్నారు.గట్టుప్పల మండల కేంద్రం లిని తెరటపల్లి గ్రామ పెద్ద చెరువు గల భూమి 71ఎకరాల కల భూమిని చుట్టూ ప్రక్కల వ్యక్తులు కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు.పట్టించుకోవట్లేదని వారు ఆరోపించారు.స్థానికులు కబ్జాకు గురైన చెరువు భూమిని సర్వే చేయమని జిల్లా కలెక్టర్ చండూరు ఆర్డిఓ ఎమ్మార్వో కు చెరువుకు గల 71 ఎకరా భూమిని సర్వే చేయమని గత ఆరు నెలల నుండి వినతిపత్రాలు అందజేసిన అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు.కొందరు వ్యక్తులు సొంత తమా లబ్ది కోసం ఎమ్మార్వో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తప్పుడు సర్వేలు చేయిస్తున్నారని .వెంటనే అధికారులు చొరవ్ తీసుకుని కబ్జాకు గురైన భూముని సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని అధికారులుకు తెలిపారు

# "ఒక వ్యక్తి, 136 గొర్రెలు మృతి"







## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 3 ( వార్తా వేదిక సూర్య):-

డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో జరిగిన విషాదకర ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన "గొర్ల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి" చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గొర్రెలు మరియు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత-తిరుపతయ్య , కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుల స్వస్థల ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారితో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు తదుపరి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయంగా యాదవ సంఘం తరపున రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గొర్ల కాపరులు తమ జీవనాధారమైన గొర్రెలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, తద్వారా ఇలాంటి అనుకోని ఘటనలు జరిగినప్పుడు ఆర్థిక భద్రత లభిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి"

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 3 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటర్ల జాబితా సవరణ విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని అన్నారు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచే వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని, ముఖ్యంగా రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని అడ్డుకోవాలనే రాజకీయ ఉద్దేశంతో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు ఇటీవల వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించబడిన ఘటనలు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులకు నిదర్శనమని పేర్కొన్నారు. ఓటర్ల సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియలో ప్రతి ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, బూత్ లెవెల్ అధికారులతో (దీూా) నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులైన కట్ల రంగారావు గారితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు "ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ప్రతి ఓటు విలువైనది. ప్రజల స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి." అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల లెక్చరర్ల కెరీర్ సర్వీసులకు (సి. ఏ. ఎస్) జూనియర్ కళాశాలలో పనిచేసిన సేవా కాలం గుర్తింపు ఉత్తర్వులు

నల్లగొండ బ్యూరో, జూన్ 3 (వార్తా వేదిక సూర్య )

జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ డిగ్రీ కళాశాలలలో పదోన్నతి పొందిన అధ్యాపకులకు, జూనియర్ కళాశాలలో పనిచేసిన సేవాకాలాన్ని 50% వర్తింపజేస్తూ ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 21 ని బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ..గతంలో జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసిన 50 శాతాన్ని యు జి సి 1996 పే స్కేల్లలో మాత్రమే లెక్కించారు. ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం యు జి సి 2006, యు జె సి 2016 పే స్కేల్లలో కూడా వర్తింపజేయాలని గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్ గోపి నాయకత్వంలో చేసిన కృషికి ఫలితంగా బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇతరులకు అనుగుణంగా జూనియర్ లెక్చరర్ / లైబ్రేరియన్/ ఫిజికల్ డైరెక్టర్ గా జూనియర్ కళాశాలలో పనిచేసిన కాలాన్ని ఐదు సంవత్సరాలు మినహాయించి మిగిలిన సేవాకాలం 50 శాతాన్ని అధ్యాపకుల కెరీర్ పదోన్నతులకు అనగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సీనియర్స్ స్కేలు అసిస్టెంట్ ప్రొఫెసర్ సెలక్షన్ గ్రేడ్ స్కేలు, ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందటానికి లెక్కిస్తారు. అదేవిధంగా జీవో 24 ప్రకారం, లెక్చరర్ గా పని చేస్తూ, స్టేట్ స్కేల్ తీసుకున్న అధ్యాపకులకు ఒకవేళ యుజిసి స్కేలు ఐచ్చికంగా తీసుకుంటే స్టేట్ స్కేల్లో కొనసాగిన కాలం లో 50 శాతాన్ని కెరీర్ పదోన్నతులకు లెక్కిస్తారు. ఎన్.ఈ.టి /ఎస్. ఈ.టి/పి. హెచ్. డి అర్హత కు ముందు డిగ్రీ లెక్చరర్ సేవా కాలంలో 50 శాతాన్ని యు జి సి స్కేలలో పదోన్నతికి లెక్కిస్తారు. ఇంతటి ఘన విజయాన్ని అధ్యాపకులకు అందించిన తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కి, అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి కి నల్లగొండ జిల్లా ప్రాథమిక సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జూన్ 10 లోపు పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జూన్ 3 (వార్తా వేదిక సూర్య )

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అన్ని మరమ్మతు పనులను జూన్ 10 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), ఆర్‌సీఓలు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ బడిబాట కార్యక్రమం ఏర్పాట్లు, ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధుల వినియోగం, పాఠశాల భవనాల మరమ్మతులు, పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, అంగన్‌వాడీ కేంద్రాల సౌకర్యాలు, కేజీబీవీలలో పెండింగ్ పనులు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ, సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలను పూర్తిచేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల్లో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యాల కల్పన, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫాంలను అందజేయాలని, వాటి కుట్టు పనులను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించాలని తెలిపారు.సంక్షేమ హాస్టళ్లలో బియ్యం నిల్వలు, వంటశాలలు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్స్, తరగతి గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యుత్, ప్లంబింగ్ వ్యవస్థలను పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. పాఠశాలల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలని, జీరో అడ్మిషన్లు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి నమోదు సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు.జూన్ 12లోపు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని ఆదేశించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత తరగతులు నిర్వహించాలని, పాఠశాలలలోనే ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.తెలంగాణ పబ్లిక్ మోడల్ స్కూల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి దశరథ. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర రావు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పిడి శేఖర్ రెడ్డి. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

### కొండ అనురాధ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, జూన్ 3 (వార్తా వేదిక సూర్య )

పేద మరియు మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను తక్కువ ధరలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండ మండలశిలోని దండంపల్లి గ్రామంలో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల జీవితం భారంగా మారిందని, కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆమె విమర్శించారు.

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పదేపదే పెంచడం వల్ల రవాణా ఛార్జీలు, కూరగాయలు, ధాన్యాలు, నూనెలు సహా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. ఉపాధి కూలీలకు వెళ్లి పని చేసినా కూడా, పింఛన్ల కోసం వెళ్లిన కూడా, రేషన్ షాప్ సరుకుల కోసం వెళ్లినా కూడా బయోమెట్రిక్ లోపం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పేద ప్రజల ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో సంక్షేమ పథకాల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ధనిక వర్గాలకు, కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.రేషన్ వ్యవస్థను బలోపేతం చేసి బియ్యం మాత్రమే కాకుండా పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు, కందిపప్పు, సబ్బులు తదితర 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ కోసం, బయోమెట్రిక్ తో పని లేకుండా పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, నల్గొండ మండల అధ్యక్షురాలు గోలి వెంకటమ్మ శాఖ కార్యదర్శి కవిత రేణుక పార్వతమ్మ రుక్మిణి,సుబ్బమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, కమలమ్మ, వెంకటమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం



**రామన్నపేట,జూన్ 3 (వార్త వేదిక సూర్య ) :**ఈ సంవత్సరం వేసవి కాలం లో స్థానిక శోభనాద్రిపురం లోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు నృత్యాలతో, పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదుపరి సమ్మర్ క్యాంప్ లో కరాటే లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు తమ ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్ సమ్మర్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించిన స్టాఫ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తమ సందేశం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు మంచి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది అని, పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను విజయవంతం చేసిన పాఠశాల సిబ్బందిని అభినందించడం జరిగింది. ఇలాంటి పాఠశాలలో విద్యార్థులు చదువును అభ్యసించడం వలన మంచి ఉన్నత స్థానానికి ఎదుగుతారు అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్లు ముక్కాముల సతీష్, కంచి కుమార స్వామి, జంగిలి రమణ, గంగాధర పద్మ, చిత్రకంటి సునీత. పూలే అంబేద్కర్ స్టడీ సెంటర్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎర్ర నరేష్, సభ్యులు జంగిలి కుమార్, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయురాలు పెరుమాండ్ల కళావతి, ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రాపోలు మహేశ్వరి, షేక్ లతీఫ్ బీ, కొరియోగ్రాఫర్ బండెల మహేష్ గార్లు పాల్గొన్నారు.



# వ్యవసాయ పొలంలో ఉరేసుకున్న భానుతేజ్





**మహేశ్వరం జూన్ 03 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లేమూర్ గ్రామానికి చెందిన పల్లె రజిత, భర్త: భావయ్య, తమ కుమారుడు పల్లె భాను తేజ (17 సంవత్సరాలు) అదృశ్యమైనట్లు కందుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులో రజిత,కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, పెద్ద కుమారుడు పల్లె భాను తేజ, తండ్రి: భావయ్య, వయస్సు సుమారు 17 సంవత్సరాలు, అల్మాస్‌గూడ గ్రామంలోని సంకల్ప కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసి, ప్రస్తుతం గ్రామంలోనే నివసిస్తూ తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో సహాయం చేస్తున్నాడని తెలిపారు.తేదీ 26.05.2026 న రజిత, కుమారులు వ్యవసాయ పొలంలో ఉన్న సమయంలో, పల్లె శంకరయ్య, తండ్రి: స్వర్గీయ శ్రీశైలం, రజిత,ఇద్దరు కుమారులను దూషించి, పెద్ద కుమారుడు భాను తేజను చేతులతో కొట్టాడని పేర్కొన్నారు. ఆ సంఘటన కారణంగా భాను తేజ మనస్తాపానికి గురై, తేదీ 29.05.2026 న ఉదయం ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడని ఫిర్యాదులో తెలిపారు.ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ చీశీ.183/2026 గా కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు,

తదుపరి, తేదీ 02.06.2026 న సాయంత్రం సుమారు 06:30 నుండి 07:00 గంటల మధ్య రాచులూర్ గ్రామానికి చెందిన ఊదరి నర్సింహ , బండి యాదయ్య,కు చెందిన వ్యవసాయ భూమిలో ఉన్న వేప చెట్టుకు ఒక వ్యక్తి వేలాడుతున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా, మృతుడు క్రైమ్ చీశీ.183/2026లో అదృశ్యమైన పల్లె భాను తేజగా గుర్తించారు. అనంతరం పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అతని రక్త సంబంధీకులకు అప్పగించరు,

ఈ సంఘటనకు సంబంధించి కేసు దర్యాప్తు కొనసాగుతున్నది. పోస్టుమార్టం నివేదిక ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టబడతాయి.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**- పాలడుగులో రైతులు రాస్తారోకో**

**మోత్కూరు జూన్ 03 ( వార్తా వేదిక సూర్య):** రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు, అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పాలడుగులో రైతులు బుధవారం ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ బితొర్రూ రు జాతీయ రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో ను చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ ఆందోళనతో 2గంటలకు పైగా కొనసాగడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలల్లో తూకాలు వేసి రోజులు గడుస్తున్నా ఇప్పటికీ మిల్లులకు తరలించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు రాకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం నిల్వ ఉండిపోయిందని, వర్షాలు వస్తే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పలుమార్లు హామీలు ఇచ్చినా పరిస్థితిలో ఏలాంటి మార్పు లేదని ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయ్యితే అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తేల్చిచెప్పారు. దీంతో తహశీల్దార్ జ్యోతి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు సగం ధాన్యం కూడా కొనుగోలు కాలేదని,లారీలు అందుబాటులో లేకపోవడంతో బస్తాకు రూ.10 చొప్పున చెల్లించి తామే వాహనాలు మాట్లాడుకొని మిల్లులకు తరలిం చుకోవాల్సి వస్తోందని తెలిపారు. మిల్లులకు తీసుకెళ్లిన తర్వాత కూడా తూకాల్లో కోతలు విధిస్తున్నారని రైతులు తెలిపారు.రైతుల సమ స్యలపై స్పందించిన తహశీల్దార్, లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే వాహనాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే రైతులు స్వయంగా ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించుకునేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు.



# హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్వి నాయకులు అఖిల్

**సంగారెడ్డి వార్త వేదిక సూర్య జూన్ 3 :**మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్వి నాయకులు అఖిల్ నగరంలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాక్షేత్రంలో హరీష్ రావు మరింత ఆరోగ్యంగా పాల్గొంటూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు**

**మోత్కూరు, జూన్ 03 (వార్త వేదిక సూర్య ):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన మొదలై రెండున్నర ఏళ్లు గడిచిన, మండల పరిధిలోని దీర్ఘ కాలీ కంగా ప్రజాసమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని , సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మోత్కూరులో సిపిఎం మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గుండాల ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మోత్కూరు. (ఈ నాలుగు మండలాలకు ) సాగు, త్రాగు నీరురందించే బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేయాలని, డిమాండ్ చేశారు.గత దశాబ్ద కాలంగా అనేక ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం,ఇప్పటికి పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు..మోత్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి, ఆర్టీసీ బస్ డిపో, గుండాలబిబిమోత్కూరు మధ్య బిక్కేరు వాగుపై బిడ్జి, రెవిన్యూ డివిజన్ లాంటి అనేక సమస్యలపై, ఎన్నికల ముందు ఇచ్చిన నాయకులు హామీల అమలు చేయటంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పనకబండ రోడ్డు నుండి రాజన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. మోత్కూరులో మినీట్యాంక్ బండ్ గత వర్షాకాలంలో కుంగి రాకపోకలకు అంతరాయం కలిగిందని, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావొచ్చిన ఏలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య,,పానుగుల రమేష్, పాల్గొన్నారు.




## నిలిచిపోయిన గురజాల జానకీపురం

# రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

**- ఏఐఎస్ఎఫ్, విజెఎస్ డిమాండ్**

**మోత్కూరు,( అడ్డగూడూరు) : జూన్ 03 ( వార్తా వేదిక సూర్య):** శాలిగౌరారం మండలం గురజాల గ్రామం నుండి అడ్డగూడూరు మండలం జానకిపురం వరకు శంకుస్థాపన చేసి వదిలేసిన బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విజెఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. బుధవారం ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మానాయికుంట ఎక్స్ రోడ్డు నుండి అడ్డగూడూరు తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ మాట్లాడుతూ మూడు జిల్లాలకు అనుసందనంగా ఉండే ఈ రోడ్డును శంకుస్థాపన చేసి రోడ్డు పనులు ప్రారంభించకపోవడం వల్ల ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ఇప్పటికే గుంతలు గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ వెంటనే స్పందించి రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కర్ణాకర్, వంశీ,నిఖిల్, మురళి, విజెఎస్ నాయకులు లక్ష్మీసాయి, సంజు ,ముఖేష్ ,లోకేష్, బారాస నాయకుడు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణపై అవహేళన మాట్లాడే నైతిక హక్కు పవన్ కళ్యాణ్ లేదు

**- టిపిసిసి రాష్ట్ర నాయకుడు పర్రేపాటి యుగంధర్**

**మోత్కూరు, జూన్ 03 ,( వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేసే నైతిక హక్కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు ఎవరికీ లేదని,రాష్ట్ర నాయకుడు పర్రేపాటి యుగంధర్ అన్నారు. బుధవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది అమరవీరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ అవమానించడం సమంజసం కాదన్నారు. తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం పవన్ కళ్యాణ్ వంకర బుద్ధికి నిదర్శనమని,ఈ వ్యాఖ్యలు తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని విమర్శించారు.హతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత కూడా ఇరు ప్రాంతాల ప్రజలు సోదర భావంతో జీవిస్తున్నారని, అలాంటి సమయంలో ప్రాంతీయ, కుల భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం బాధ్యతారా హిత్యమని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం చట్టబద్ధంగా ఏర్పడిందని, రాష్ట్ర ఏర్పాటుపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్ప దమని పేర్కొన్నారు. తెలంగాణపై విషం చిమ్ముతూ అవహేళనగా మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 15
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం,
జూన్. 4, 2026

## ఆర్ టీ సి బస్సు ను ప్రారంభించిన ఎమ్మెల్యేవేముల వీరేశం



**రామన్నపేట ( వార్త వేదిక సూర్య ) :** రామన్నపేట మండల కేంద్రం నుంచి వేములకొండ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో బస్సును ప్రారంభించారు. నీర్నెముల, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, కొత్తగూడెం, వేములకొండ గ్రామాల ప్రజలకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు. మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేది ప్రభుత్వం కట్టుబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం జాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉప సర్పంచ్ మోటె రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమిరుద్దీన్, నాయకులు శంబాల వెంకటేష్, సాల్వేరు అశోక్, గుత్తా నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, ఎండి అక్రమ్ మాదూరి జ్యోతి రామచంద్రరావు, కందిమల్ల గోపాల్ రెడ్డి, పైల వెంకటరెడ్డి, పెద్దగోని వెంకటేశం, యాదాసు యాదయ్య, కొమ్ము శేఖర్, గోరిగే శేఖర్, నోముల ప్రవీణ్ కుమార్, అశోక్, ఎండి నాసర్, తదితరులున్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన బారాస నాయకులు



**మోత్కూరు, జూన్ 03 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల మోత్కూరు మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన గోలుకొండ నర్సయ్య ను బారాస మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, బారాస మండల అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జంగ శ్రీను, గజ్జి మల్లేశం, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, రామ్ పాక నాగయ్య, స్థానిక నాయకులు దాసరి తిరుమలేష్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి చేతరాశి వెంకన్న పొన్నెబోయిన మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు భక్తులకు కోక బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**మోత్కూరు, జూన్ 03 ( వార్త వేదిక సూర్య ):** మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ జిల్లా నాయకులు, కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోక భిక్షం బుధవారం నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు దేవాలయం ఆవరణలో వంద మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షం మాట్లాడుతూ హరీష్ రావు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. హరీష్ రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోక బీఆర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోక రేణుక, సభ్యులు మురళి, ప్రవీణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకులకు చిత్తశుద్ధి ఉంటే నల్లగొండ ప్రధాన రహదారిని విస్తరించండి

- పేదల జోలికొస్తే ఊరుకోం
- రోడ్డు బాధితుల హెచ్చరిక



**భువనగిరి/జూన్ 3 ,(వార్త వేధిక సూర్య) :-** భువనగిరి ఎమ్మెల్యే కి గాని మున్సిపాలకులకు గాని భువనగిరి పట్టణ అభివృద్ధి పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే నిత్యం వందలాది బస్సులు, హెవీ గూడ్స్ వెహికల్స్ రాకపోకలు సాగిస్తున్న బస్టాండ్ - నల్లగొండ ప్రధాన రహదారిని వెంటనే విస్తరించాలని నల్లగొండ చౌరస్తా టు హైదరాబాద్ చౌరస్తా రోడ్డు బాధితులు డిమాండ్ చేశారు. ఎలాంటి ప్రాముఖ్యత లేని, రోజుకు పట్టుమని పది వాహనాలు కూడా నడవని చిన్న లింక్ రోడ్డును 30 ఫీట్లకు కాకుండా 60 ఫీట్లకు విస్తరించి నిరుపేదల బతుకులతో చెలగాటమాడుతామంటే మాత్రం ఊరుకునేది లేదన్నారు. రోడ్డు విస్తరణ బాధితులంతా కలిసి బుధవారం 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, 25 వార్డ్ కౌన్సిలర్ బెండ స్వరూప లాల్ రాజ్ లను కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అభివృద్ధికి, విస్తరణకు మేము అడ్డంకి కాదని విస్తరణను 60 ఫీట్ల నుండి 30 ఫీట్లకు కుదించాలని కోరారు. మిమ్మల్ని నమ్మి ఎన్నుకున్న మాకు న్యాయం చేయడం మీ కనీస ధర్మమని మాకు బాసటగా నిలవాలని కోరారు. అభివృద్ధి అంటే పేదల బతుకులు రోడ్డు కిడ్చడం కాదన్నారు. బస్టాండ్- నల్లగొండ ప్రధాన రహదారి 20 ఫీట్లు కూడా లేదని ఇది చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాలు బారులు తీరి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఇలాంటి అత్యవసరమైన ప్రాముఖ్యమైన రోడ్లను వదిలి వందల ఏళ్ల నుంచి తాత ముత్తాతల నుంచి నిరుపేదలు నివసిస్తున్న చిన్న లింకు రోడ్డుపై పడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఎలక్షన్లలో గాని మున్సిపల్ ఎలక్షన్లలో గాని మేమంతా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతునిచ్చామని, నమ్మిన మమ్మల్ని నట్టేట ముంచవద్దని కోరారు. దీనికి స్పందించిన 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సమస్య తీవ్రతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. బెండ స్వరూప లాల్ రాజ్ మాట్లాడుతూ ఇప్పటికే నేను ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి, కమిషనర్ దృష్టికి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లానని ముందు ముందు కూడా మీకు పూర్తి సహకారం అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. అనంతరం 26వ వార్డు కౌన్సిలర్ చీమల రాజును కలిసి తమకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు విస్తరణ బాధితులు బర్రె ఈశ్వరమ్మ, బుచ్చాల విజయలక్ష్మి, గాయపాక సుజాత, భూషపాక మైసమ్మ, భూషపాక ఎల్లమ్మ, భూషపాక మంజుల, దర్గాయి జహంగీర్ కుమార్, గాయపాక పృథ్వీరాజ్, బెండ కిరణ్, గాయపాక పరమేశ్వర్, గాయపాక స్వామి, భూషపాక మల్లేష్, వెలకుర్తి కృష్ణ చారి, సింగం జయప్రకాష్, ఉదయ్, లింగమూర్తి, ముడుగుల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ జెండా గద్దె శంకుస్థాపన

- కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్!



**మోటకొండూరు, జూన్ 03 (వార్త వేధిక సూర్య):-** మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు పార్టీ బలోపేతానికి ముందడుగు వేశాయి. యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆదేశానుసారం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో నూతన కాంగ్రెస్ జెండా గద్దె శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి జెండా గద్దె నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి యువత ఎంతో ఉత్సాహంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్, వార్డు మెంబర్లు గంధమల్ల నరసింహ, గంధమల్ల మధు, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మాధవి, గ్రామ శాఖ అధ్యక్షులు పరమటి రామ్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రహీం, యూత్ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల రాజు గౌడ్, ప్రదీప్, నరేష్, వల్లాల భీమేష్ మరియు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాలలో చేరే ప్రతివిద్యార్థికి ఉచిత ప్రవేశం,పాఠ్యపుస్తకాలు



**మోత్కూరు జూన్ 03 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఉచిత ప్రవేశం తోపాటు రూ 1500 విలువచేసే పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ తెలిపారు బుధవారం కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి సారించి అనుభవం నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే విద్యా బోధనతోపాటు వారి అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో భాగంగా అల్పాహారం మధ్యాహ్న భోజన వసతి కల్పించడం జరుగుతుందని బాలుర కోసం వసతి గృహ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తి చేసిన వారికి పై చదువులల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రాయితీ మొదలైన సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి బాటలు వేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ బి ఉప్పలయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె నర్సింహారెడ్డి లెక్చరర్లు ఎం పరుశురాములు సిహెచ్ లింగస్వామి, ఏ హరికృష్ణ, వై నర్సిరెడ్డి,కే శ్యామ్ ,బి పురుషోత్తంరెడ్డి ,డి మంజుల, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం



**మోత్కూరు, జూన్ 03 ( వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ లు అన్నారు. ఇటీవల మున్సిపల్ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన సారగండ్ల లింగమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన లింగమ్మ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం ఈ మేరకు లింగమ్మ కు 56000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మంజూరైన చెక్కును బాధితురాలు కుటుంబ సభ్యులకు లక్ష్మీ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, రామచంద్రు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ పాలోజు శేఖరాచారి ఉన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**